ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్,జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగాం
ఉమ్మడి వరంగల్ జిల్లా
గురువారం,04 డిసెంబర్, 2025

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే.. ఉపేక్షించేది లేదు

సోషల్ మీడియాలో ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దు: పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేవిధంగా మండల ప్రజలందరూ సహకరించాలి: వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు





నిందితులు నేరం చేసి పారిపోతున్నారు
బాధిత కుటుంబాలు న్యాయం కోసం తలుపుతడుతున్నాయి
చట్టాలు ఉన్నా, శిక్షల భయం లేకపోవడం నేరాలకు ప్రోత్సాహం

### బాలికలపై పెరుగుతున్న

# లైంగిక దాడులు



వరంగల్ ప్రతినిధి, 03 డిసెంబర్, తరంగాలు: భారతదేశం మొత్తం చిన్నారులపై లైంగిక దాడి ఘటనలు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి. పాఠశాలలు, వీధులు, ఇళ్ళు, పరిచయ వర్గాలే పిల్లలకు ప్రమాదకర ప్రదేశాలుగా మారుతున్నాయి. ప్రతి రోజు దేశవ్యాప్తంగా వెలుగులోకి వస్తున్న లైంగిక దాడి కేసులు, సామాజిక భద్రతపై అసలు ప్రశ్నను లేవనెత్తుతున్నాయి. కుటుంబాలు పిల్లలను రక్షించేందుకు పోరాడుతుంటే, న్యాయం కోసం సంవత్సరాల తరబడి కోర్టుల్లో తిరగాల్సిన పరిస్థితి నెలకొంటోంది. చిన్నారులపై లైంగిక నేరాలు చేసే నిందితులలో అధిక శాతం పరిచయ వ్యక్తులే ఉండడం కుటుంబాలకు భయానక స్థితిని సృష్టిస్తోంది. చట్టపరమైన చర్యలు తీసుకున్నా, దర్యాప్తు, ట్రయల్ ప్రక్రియలు సుదీర్ఘంగా సాగడం, సాక్ష్యాలు లేని సందర్భాల్లో 2లో

### ఎన్నికల విధులను పక్కాగా

# నిర్వహించాలి

–కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి, 3 డిసెంబర్, తరంగాలు: ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల జాగరూకతతో వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.నెక్కొండ మండలం అమిన్ పేట క్లస్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో, చెన్నారవుపేట మండలం ఉప్పరపల్లి క్లస్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నామినేషన్ ఫారంలు, రిజిస్టర్లను పరిశీలించారు. మూడవ విడతలో మొదటి రోజు సర్పంచ్, వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. 2లో

### రైస్ మిల్లర్లు ధాన్యంలో

# తరుగు తీయొద్దు

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ ప్రతినిధి,3 డిసెంబర్, తరంగాలు: రైతులు విక్రయించిన ధాన్యంలో తరుగు తీయకుండా రైస్ మిల్లర్లు ధాన్యాన్ని దింపుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో కస్టమ్ మిల్లింగ్ రైస్, ధాన్యం కొనుగోలు అంశాలు, జిల్లాలోని ధాన్యం కోనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించినప్పుడు 2లో

### న్యాయం జరుగుతుందని ప్రజల్లో

# భరోసా కలిగించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ ప్రతినిధి,డిసెంబర్ 03,తరంగాలు: పోలీస్ స్టేషన్ కు వెళ్ళితే న్యాయం జరుగుతుందని ప్రజల్లో భరోసా కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులకు సూచించారు. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రిసెప్షన్



2లో

### వరంగల్ డిజిటల్ సేవల ముందడుగుకు

# ఎంపీ డా. కడియం కావ్య కృషి

న్యూఢిల్లీ, డిసెంబర్ 03,తరంగాలు : వరంగల్ లో డిజిటల్ సేవల విస్తరణపై కేంద్ర దృష్టి సారించాలని కోరుతూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. 5జీ సేవలు, పోస్టల్ సేవల డిజిటలీకరణ, డిజిటల్ సాక్షరత, సైబర్ భద్రతపై ఎంపీ వివరణ కోరారు. ఈ మేరకు జిల్లాలో 3లో



### సీఎం రేవంత్ రెడ్డి హిందువులకు

# క్షమాపణ చెప్పాలి

- డాక్టర్ వన్నాల వెంకటరమణ

వరంగల్ ప్రతినిధి,డిసెంబర్ 03,తరంగాలు: : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కాదు రివంతుద్దీన్ గా మార్చుకుంటే బాగుంటుంది అని, ఒక సీఎం హోదాలో ఉంది హిందూ మనోభావాలు దెబ్బేతిసే విధంగా మాట్లాడడం సిగ్గు చేటు అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు.ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి హిందువులకు బేషరతుగా క్షమాపణలు చెప్పి, ముక్కు నేలకు రాయలని, లేనిపక్షంలో నిన్ను తెలంగాణలో ఏక్కడికక్కడ 3లో



# బాలికలపై పెరుగుతున్న లైంగిక దాడులు

మొదటి పేజీ తరువాయి

నిందితులు బయటపడటం, నిర్భయంగా తిరగడం, సమాజంలో అసురక్షిత వాతావరణాన్ని పెంచుతున్నాయి. “న్యాయం రాగానే చిన్నారి జీవితంలో గాయాలు మిగిలిపోతాయి” అనేది బాధిత కుటుంబాల వేదన.దేశంలో ఉన్న గట్టి చట్టాలు %-% పోక్స్, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, పెరిగిన శిక్షలు ఉన్నా, నేరాల సంఖ్య తగ్గడంలేదు. బాధితులపై ఒత్తిడి, కేసులను తగ్గించే ప్రయత్నాలు, సామాజిక అవహేళన, మహిళా, బాలల రక్షణ వ్యవస్థలో ఉన్న లోపాలు నేరస్తులకు లాభం కలిగిస్తున్నాయి. పోలీసులు, న్యాయవ్యవస్థ చర్య తీసుకున్నా, చట్టపరమైన శిక్షల అమలు వేగంగా జరగకపోవడం నిందితుల్లో భయం లేకపోవడానికి కారణంగా నిపుణులు చెబుతున్నారు.

### వరంగల్ ఘటన దేశవ్యాప్తంగా ఉదాహరణగా మారింది

తెలంగాణలో వరంగల్ మిల్స్ కాలనీలో ఎనిమిదేళ్ల బాలికపై లైంగిక దాడి యత్నం కూడా అదే ధోరణిని ప్రతిబింబిస్తుంది. కిరాణా దుకాణంలో జరిగిన ఈ దాడి, పిల్లలు వాటిల్లే ప్రమాదాలు ఎంత దగ్గర్లో ఉన్నాయో చూపించింది. చిన్నారి తన ప్రాణాలు కాపాడుకుని బయటపడ్డా, నిందితుడు పరారీలో ఉండటం, దర్యాప్తు సాగుతుండటం, కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఇదే పరిస్థితి దేశం మొత్తం బాలికల కుటుంబాలు ఎదుర్కొంటున్న వాస్తవం.

### నిపుణుల హెచ్చరిక: “చట్టం కఠినతరం కావాలి, అమలు వేగవంతం కావాలి”

దేశవ్యాప్తంగా బాలల దుష్ప్రయోగ కేసులపై స్పెషల్ కోర్టులు, వేగవంతమైన విచారణ, కఠిన శిక్షలు అమలు చేయకపోతే నేరాల సంఖ్య తగ్గదని నిపుణులు అంటున్నారు. బాధితులు న్యాయం కోసం కాదు, జీవనోపాధి కోసం పోరాడుతున్న సమయంలో, ప్రభుత్వాలు, సమాజం, కుటుంబాలు కలిసి బాధ్యత తీసుకోవాలని వారు సూచిస్తున్నారు. పిల్లల భద్రత గురించి అవగాహన పెంచడం, పాఠశాలలు, సమాజం జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. చట్టాలు కఠినంగా ఉండడం సరిపోదు, అమలు కఠినంగా ఉండాలి. ప్రతి చిన్నారి భద్రత దేశ భద్రత అనే భావన చేరే వరకు ఈ యుద్ధం ఆగదని సామాజిక సంస్థలు చెబుతున్నాయి.

# రైస్ మిల్లర్లు ధాన్యంలో తరుగు తీయొద్దు



మొదటి పేజీ తరువాయి

రైస్ మిల్లర్లు ధాన్యపు బస్తాలలో ఎక్కువగా తరుగు తీస్తున్నారని, తరుగు తీస్తుండడంతో నష్టపోతున్నామని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన అంశంపై పౌరసరఫరాలు శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ధాన్యం కేటాయించిన ప్రకారం మిల్లర్లు నిర్దేశిత సీఎంఆర్ లక్ష్యం చేరుకున్నారా అని, ఏ మిల్లుకు ఎంత ధాన్యం కేటాయించారు అనే వివరాలు తెలుసా అని మిల్లర్లను కలెక్టర్ అడిగారు. మిల్లులకు కేటాయింపు ప్రక్రియ ఎలా చేస్తున్నారు అని అధికారులను అడిగి తెలుసుకున్నాను. రైతులు విక్రయించిన ధాన్యంలో ఎందుకు తరుగు తీస్తున్నారని మిల్లర్లను అడిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రైతులు విక్రయించిన ధాన్యంలో ఎక్కువ తరుగును తీస్తున్నారనే విషయాన్ని తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. తరుగు లేకుండా ధాన్యపు బస్తాలను రైస్ మిల్లర్లు తమ మిల్లుల వద్ద దింపుకోవాలన్నారు. తరుగుతో రైతులను మిల్లర్లు ఇబ్బంది పెట్టొద్దన్నారు. సన్న, దొడ్డు రకాలు అనే వ్యత్యాసం లేకుండా ధాన్యాన్ని మిల్లర్లు దింపుకోవాలన్నారు. 2024- 25 నిర్దేశిత సీఎంఆర్ లక్ష్యాన్ని మిల్లర్లు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మిల్లర్లు ధాన్యం దింపిన వెంటనే ఆన్లైన్లో అక్నాలెడ్జ్మెంట్లు ఇవ్వాలన్నారు. జిల్లాలో ఏ మిల్లుకు ఎంత ధాన్యం కస్టమ్ మిల్లింగ్ కు ఇచ్చారనే వివరాల జాబితా ను మిలర్ల కు అందజేయాలన్నారు. ధాన్యం కేటాయింపు పారదర్శకంగా చేయాలని అధికారులకు సూచించారు. ఏయే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏయే మిల్లులకు అలాట్ అయ్యాయనే వివరాలు మిల్లర్లకు తెలియాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎండి. వాజిద్ అలీ, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

**ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టి ఘర్షణకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**బెల్ట్ షాపులు నిర్వహించకూడదు**

**సోషల్ మీడియాలో ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దు**

**శాంతి భద్రతలను కాపాడటమే పోలీసుల బాధ్యత**

**పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేవిధంగా మండల ప్రజలందరూ సహకరించాలి**

**వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు**



**వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 03,తరంగాలు :** శాంతి భద్రతలకు ఎవరు విఘాతం కలిగించినా ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తో పాటు ఎమ్మార్వో ముందు బైండొవర్ చేయడం జరుగుతుందని వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వర్ధన్నపేట మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు తెలియజేయునది ఏమనగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్నందున గ్రామాల్లో ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టి ఘర్షణకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు.శాంతి భద్రతలను కాపాడటమే పోలీసుల బాధ్యత అన్నారు.ఎట్టి పరిస్థితుల్లో అక్రమంగా మద్యం నిల్వ మరియు అమ్మకాలు చేయకూడదని, బెల్ట్ షాపులు నిర్వహించకూడదని తెలిపారు. ఊర్లోని ప్రజలు ఎవరు కూడా సోషల్ మీడియాలో ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు గాని, శాంతిభద్రలు భద్రతలకు విఘాతం కలిగించే చర్యలు గాని చేయకూడదన్నారు. పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేవిధంగా మండల ప్రజలందరూ సహకరించాలని కోరారు. మీకు ఏదైనా సమస్యలు ఉంటే పోలీస్ **100** డయల్ లేదా పోలీస్ స్టేషన్ నెంబర్ **87126 85041**, ఎస్ హెచ్ ఓ నంబర్ **87126 85215** కు సమాచారం తెలియజేయాలన్నారు.

# ఎన్నికల విధులను పక్కాగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సర్పంచ్, వార్డు స్థానాలకు వచ్చిన నామినేషన్ల వివరాలను వెంటనే రోజు వారీగా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల



ప్రవర్తన నియమావళికి కట్టుబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట డిబిసిడిఓ పుష్పలత, సంబంధిత అధికారులు ఉన్నారు.

# న్యాయం జరుగుతుందని ప్రజల్లో భరోసా కలిగించాలి

ప్రాంగణాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ప్రారంభించారు. ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న సీపీకి పోలీస్ అధికారులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ శాఖకు గౌరవమర్యాదలు తీసుకవచ్చే విధంగా అధికారులు, సిబ్బంది వ్యవహరించాలని, రౌడీ షీటర్ల పట్ల మెతక ధోరణితో వ్యవహరించవద్దని ఫిర్యాదులు వచ్చిన తక్షణమే స్పందించాలని నేరాల నియంత్రణకై



విజుబుల్ పోలీసింగ్ అవసరమని సీపీ అధికారులు, సిబ్బందికి సూచించారు. చివరగా సీపీ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి కవిత, ఏ.ఎస్పీ శుభం ప్రకాష్, ఇన్స్ స్పెక్టర్ రమేష్ తో పాటు ఎస్.ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నాం

### వరంగల్ డిజిటల్ సేవల ముందడుగుకు
# ఎంపీ డా. కడియం కావ్య కృషి

**మొదటి పేజీ తరువాయి** 5జీ సేవల విస్తరణ కోసం ఇప్పటి వరకు 209 బీటీఎస్ టవర్లు ఏర్పాటు చేసినట్లు కమ్యూనికేషన్స్ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. దీంతో వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు మరింత విస్తరించనున్నాయని పేర్కొన్నారు. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా దేశవ్యాప్తంగా 1.64 లక్షలకు పైగా పోస్టాఫీసులు బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నాయని మంత్రి తెలిపారు.పీఎంజిదిశా పథకం కింద తెలంగాణలో 12.10 లక్షల మందికి పైగా డిజిటల్ శిక్షణ అందగా, వరంగల్ జిల్లాలో 43,382 మంది లబ్ధి పొందినట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా 6.39 కోట్ల మంది శిక్షణ పొంది, 4.39 లక్షల సీసీల ద్వారా ఈ కార్యక్రమం అమలైనట్లు కేంద్రం తెలిపింది. సైబర్ ముప్పులను ఎదుర్కొనేందుకు సిఈఆర్టి-ఇన్ జారీ చేసే హెచ్చరికలు, శిక్షణలు, సైబర్ స్వచ్ఛత కేంద్రం కార్యక్రమాలు, అవగాహన కీలకమని మంత్రి పేర్కొన్నారు. ప్రజల డిజిటల్ భద్రతను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. వరంగల్ డిజిటల్ అభివృద్ధికి కేంద్రం నుంచి మరింత సహకారం అందించాలని ఎంపీ

# సీఎం రేవంత్ రెడ్డి హిందువులకు క్షమాపణ చెప్పాలి

**మొదటి పేజీ తరువాయి** అడ్డుకుంటామని హెచ్చరించారు.ఇటీవల జూబ్లీహిల్స్ ఎలక్షన్ లో కాంగ్రెస్ అంటేనే ముస్లిం ముస్లిం అంటేనే కాంగ్రెస్ అంటూ మాట్లాడిన నువ్వు ఈరోజు ఏ ముఖం పెట్టుకొని హిందుత్వం మీద విషం చిమ్ముతున్నవో యావత్ తెలంగాణ ప్రజలు గమనిస్తూ ఉన్నారు తస్మాత్ జాగ్రత్త అన్నారు. హిందువులపై, హిందూ దేవి దేవతలపై వెకిలి మాటలు మాట్లాడటం ఈ మధ్య కొంతమందికి ఫ్యాషన్ అయిపోయింది ఇలాంటి వాళ్లకు బుద్ధి చెప్పాలంటే హిందూ సమాజం అంతా ఒక్కటై రేపు జరగబోయే తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని ఈ సందర్భంగా యావత్ హిందూ సమాజం ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును నోట్ల కట్టలతో కొనాలని అడ్డంగా దొరికిపోయిన నీకు తెలంగాణను పరిపాలించడానికి ఏ మాత్రమూ అర్హత లేదు, ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు. కావున గవర్నర్, రాష్ట్రపతి వెంటనే చోరువ తీసుకుని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాల్సిందిగా కోరుతున్నానన్నారు. మొన్న తిరుపతి దేవుడి గురించి మాట్లాడిన యాంకర్ శివ జ్యోతి మళ్లీ తిరుమల దర్శనానికి రాకుండా ఆధార్ కార్డు ఎలా అయితే బ్లాక్ చేశారో, తెలంగాణలో ఏ గుడిలోకి రాకుండా రేవంత్ రెడ్డి నీ కూడా ఏ ఒక్క దేవాలయనికి కూడా ప్రవేశించకుండా ప్రతిఘటించాల్సిన అవసరం ఉందన్నారు.ఇలాంటి చులకన వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి పట్ల యావత్ హిందూ సమాజం తిరుగబడాల్సిన అవసరం ఉన్నది. ఇలాంటి చౌక బారు మాటలు అపి సాధ్యం కానీదొంగ వాగ్దానలతో గద్దెను ఎక్కిన రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి డైవరషన్ రాజకీయాలతో ప్రజలను మభ్య పెడుతూ ఇంకా టైంపాస్ చేస్తే తెలంగాణ సమాజం, ప్రజలు, హిందువులు రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ మంత్రులను ఘోరావ్ చేసే పరిస్థితి తెలంగాణలో రానున్నది. ఒక ముఖ్యమంత్రి స్థానం లో ఉంది, ఒక హిందూవు అయి ఉండి హిందూ దేవతల పట్ల చేసిన ఈ చులకనగ మాట్లాడిన తిరును తెలంగాణ ప్రజల పక్షాన, యావత్ హిందూ సమాజం పక్షాన, బీజేపీ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది అని వన్నాల వెంకటరమణ అన్నారు.

### స్క్రూటీని ప్రక్రియను పరిశీలించిన
# జిల్లా ఎలక్షన్ అబ్జర్వర్



**నల్లబెల్లి, డిసెంబర్ 3: తరంగాలు:** నల్లబెల్లి మండలంలోని రామతీర్థం గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన క్లస్టర్ కేంద్రాన్ని జిల్లా జనరల్ ఎలక్షన్ అబ్జర్వర్ బాల మాయా దేవి బుధవారం అకాస్మికంగా తనిఖీ చేశారు. సర్పంచ్ వార్డు సభ్యుల నామినేషన్ పత్రాలను పారదర్శకంగా పరిశీలించాలని చెప్పారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో శుభానివాస్, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు

# వైకల్యం శరీరానికే మనసుకు కాదు



వర్ధన్నపేట ఎంఈఓ మామునూరు శ్రీధర్



**వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 3, తరంగాలు:** వైకల్యం అనేది శరీరానికే గాని మనసుకు కాదని వర్ధన్నపేట మండల విద్యాశాఖ అధికారి మామునూరు శ్రీధర్ అన్నారు. ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం మండల విద్యా వనరుల కేంద్రంలోని భవిత సెంటర్ లో దివ్యాంగ చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీధర్ మాట్లాడుతూ దివ్యాన్గుల చిన్నారులలో వైకల్యం అనేది వారి శరీరానికే గాని వారి మనసుకు కాదని వారి నైపుణ్యానికి అనుగుణంగా తర్ఫీదు నివ్వడానికే భవిత కేంద్రాలు ఉన్నవని వీటిని తల్లిదండ్రులు సక్రమంగా ఉపయోగించుకోవాలని కోరారు. సమగ్ర శిక్షా వారు ఉచిత ఉపకరణాలు ఉచిత ఆపరేషన్స్ అలోవెన్సెస్ అన్ని ఇవ్వడం జరుగుతుందని ఫీజియోథెరపి సేవలు గూడా ఇవ్వ డం జరుగునని కాబట్టి భవిత కేంద్రం నందలి ఐ ఈ ఆర్ పి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ చిన్నారులకు భవిత కేంద్రాలు ఎంతగానో ఉపయుక్తమగును కాబట్టి కేంద్రాలను చిన్నారుల తల్లిదండ్రులు తప్పక ఉపయోగించు కొని చిన్నారుల అభివృద్ధిలో పాలు పంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ప్రసన్న, సంధ్య, ఐ ఈ ఆర్ పి మంజుల ఫిజియోథెరపిస్ట్ స్వాతి, ఎమ్మార్సీ కోట వాణి, భాస్కర్, సిఆర్పిలు రమ, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పోరాటం నేటి తరానికి స్ఫూర్తి

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**



**హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 03,తరంగాలు :**బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో దీక్షా దివస్ లో భాగంగా ఈ నెల 5న పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్న వ్యాస రచన పోటీల పోస్టర్ ను బీఆర్ఎస్వీ నేతలతో కలిసి దాస్యం వినయ్ భాస్కర్ బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ60 ఏండ్ల తెలంగాణ గోసను తీర్చిన ఉద్యమ నేత కేసీఆర్ అని అన్నారు.14 ఏండ్లు తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటునకు జరిపిన పోరు, 10 ఏండ్లు తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉందన్నారు. కేసీఆర్ పట్టుదల, లక్ష్య సాధన, పోరాట పటిమ విద్యార్థులకు చదువుల్లో కష్టపడడానికి స్ఫూర్తిని ఇస్తుంది తెలిపారు.వ్యాస రచన పోటీల ద్వారా విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం పెంపొందుతుందని, పోటీ తత్వం పెరుగుతుందని అన్నారు.కాగా దీక్షా దివస్ లో భాగంగా ఈ నెల 5న శుక్రవారం రోజున బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం - కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష అనే అంశం పై ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సంకు నర్సింగ రావు, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, కుసుమ లక్ష్మీ నారాయణ, నాయకులు పులి రజినీకాంత్, వెంకన్న, జానకి రాములు, నాయీముద్దీన్, మనోజ్ కుమార్, సదాంత్, ఖలీల్, శ్రీధర్, శ్రీకాంతా చారి, చందర్, పుల్లయ్య, రమేష్, బుద్దె వెంకన్న, హరినాథ్, ప్రభాకర్, కొంద్ర శంకర్, రాజు, బీఆర్ఎస్వీ నాయకులు బైరపాక ప్రశాంత్, సూర్య కిరణ్ వర్మ, గంద్రకోట రాకేష్ యాదవ్, వీరాస్వామి, పస్తం అనిల్, స్నేహిత్, రాజేష్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ఆర్సీ,డిసెంబర్ 3,తరంగాలు:** దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.బుధవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన దివ్యంగ క్రీడల పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలో దివ్యాంగులకు నిర్వహించిన క్రీడా పోటీలలో దివ్యాంగులు క్రీడా స్ఫూర్తితో ఆడారని కలెక్టర్ అన్నారు. క్రీడల ద్వారా మానసిక, శారీరక సామర్థ్యాలు పెంపొందించుకోవడం తో పాటు, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. సమాజంలోని అందరితోపాటు, దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని , ఇందుకుగాను విద్య, వైద్యం, ఉపాధి, నైపుణ్య అభివృద్ధి వంటి రంగాలలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.దివ్యాంగుల సమస్యలను పరిష్కరించడానికి రెవిన్యూ డివిజన్లు,మండలాలలోసమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ ప్రత్యేక ప్రజావాణిలో దివ్యాంగుల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.దివ్యాంగుల సంక్షేమం కోసం బ్యాటరీ మోటార్ వెహికల్స్, పింఛన్లను ప్రభుత్వం ఇస్తున్నదని, దివ్యాంగుల ఇతర సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామన్నారు. దివ్యాంగులు బాగా చదువుకోవాలని, అన్ని రంగాలలో అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ పి. రమేష్,జిల్లా సంక్షేమ సంక్షేమ అధికారి కృష్ణవేణి,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి .డిఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిఇఓ బిక్షపతి , జిల్లా క్రీడలు, యువజన సేవల అధికారి అక్బర్ అలీ,సిడిపిఓ హరిత తదితరులు ఉన్నారు.